విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 19 మార్చి 2024 8 పేజీలు

ప్రచారం షురూ..

- ఇరు పార్టీల నుంచి అభ్యర్థులు ఖరారు
- కొత్త నియోజక వర్గాల్లో పరిచయ కార్యక్రమాలు
- కులాల వారీగా ప్రత్యేక భేటీలు
- ముమ్మరంగా పార్టీల్లో చేర్పులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో బరిలో ఉన్న అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అధికార పార్టీ వైసీపీ, ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను ఆయా రాజకీయ పార్టీలు ప్రకటించాయి. దీంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు సామ దాన దండోపాయాలు మొదలుపెట్టారు. నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. కులాల వారీగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. అదే క్రమంలో తెలుగుదేశం పార్టీ నుంచి వైకాపాలోకి వైకాపా నుంచి టీడీపీలోకి నాయకులను, కార్యకర్తలను చేర్చు కునేందుకు ఆపరేషన్ ఆకర్షణ మొదలుపెట్టారు. ఆయా గ్రామాల్లో మండలాల్లో దమ్మున్న నాయ కులకు లక్షల రూపాయలు ఎర చూపుతూ తమ పార్టీలోకి చేర్పించుకుంటున్నారు. దీనిపై బరిలో ఉన్న అభ్యర్థులు ప్రత్యేక దృష్టి సారించారు. మరోపక్క వైసీపీ, టీడీపీలు ఎన్నికల మేనిఫెస్టోలను ప్రత్యేక కరపత్రాలను ముద్రించి ప్రతి గడపకు పంపిణీ చేస్తున్నారు. గత వారం మేదరమెట్ల మండలం గుడిపాడు వద్ద సిద్ధం సభ జరగ్గా ఆదివారం తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో ప్రజాగళం సభను నిర్వహించారు. ఈ రెండు సభలకు జిల్లా నుంచి వైసీపీ, తెలుగుదేశం పోటాపోటీగా జనాన్ని తరలించారు. ఈ సభలకు జనాలను తరలించేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ప్రతి 30 మందికి ఒక వాహనాన్ని ఏర్పాటు చేయడం, వచ్చే ప్రతి ఒక్కరికి రూ.500 డబ్బులతో పాటు బిర్యాని ప్యాకెట్, మందు బాటిల్, వాటర్ బాటిల్స్ సప్లై చేయడంలో కూడా ఇరు పార్టీల నేతలు పోటీ పడ్డారు. జనంలో నుంచి కదలిక తీసుకొచ్చేందుకు ఇరు పార్టీల నేతలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీకి చెందిన నాయకులైతే ఒక అడుగు ముందుకు వేసి వలంటీర్లకు, ఆర్‌పిలకు గైండర్లు, మిక్సీలు పంపిణీ చేశారు. అదే విధంగా జిల్లా కేంద్రమైన ఒంగోలులో బరిలో ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సచివాలయాల వారీగా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పట్టాలతో పాటు బట్టలు కూడా పంపిణీ చేసి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. బరిలో ఉన్న అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ప్రచారాన్ని మొదలు పెట్టారు. భార్య మిగతా 2 లో ...

ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి

జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిం చేందుకు ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై.. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంతవుందో రాజకీయ పార్టీల నుండి కూడా అంతే సహకారం అవసరం ఉందన్నారు. ఎన్నికల సంఘం గా జారీచేసిన మార్గదర్శకాలను రాజకీయ పార్టీలు పూర్తిగా అవగాహన చేసుకొని మిగతా 2 లో ...

యడవల్లి సమీపంలో విషాదం

ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారుల మృతి 3 లో..

ఏపీకి టోపీ పెట్టిన మోదీ

- ప్రధానికి చెక్క భజన చేసిన చంద్రబాబు
- రాష్ట్ర అభివృద్ధిపై ఊసే లేదు
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ ప్రజలకు మరోసారి టోపీ పెట్టారని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఎద్దేవ చేశారు. సోమవారం సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశ నిస్పృహలకు గురి చేసేలా ప్రసంగం చేశారన్నారు. మోదీ ప్రసంగంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రస్తావనే లేదని ప్రత్యేక ప్యాకేజీ ఊసే లేదని రాజధాని అంశం పోలవరం ప్రాజెక్టు, విశాఖ ఉక్కు ప్రస్తావన లేకుండా ప్రసంగం చేయటం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ మోదీ భజనలు ధరించిపోయి రాష్ట్రానికి అవసరమైన కావాల్సిన వాటి గురించి వారి ప్రసంగాల్లో లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. చంద్రబాబు తన స్థాయిని రాజకీయ అనుభవాన్ని మరిచి మోదీకి చెక్కభజన చేయడమే సరిపోయిందన్నారు. మోదీ అంటే మోసం మోదీ అంటే ద్రోహం మోదీ అంటే అన్యాయమని మరోసారి ప్రధాని ఏపీ పర్యటనతో నిరూపితమైందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమితోనే సాధ్యమవుతుందని సింగరకొండ తెలిపారు. రాబోవు ఎన్నికల్లో ఇండియాకూటమి అభ్యర్థులను గెలిపించాలని సింగర్ కొండ విజ్ఞప్తి చేశారు.

హైవేపై విమానాలు 'ఎమర్జెన్సీ ల్యాండింగ్'

- ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ విజయవంతం
- స్వయంగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్
- ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన వైమానిక దళ అధికారులు

విశాలాంధ్ర - బాపట్ల : విమానాలు రయ్ రయ్ మంటూ జాతీయ రహదారిపై చక్కర్లు కొట్టి దిగాయి. సుకోయ్ 30కి సంబంధించిన విమానాలు హైవేపై ఏర్పాటు చేసిన రన్‌వేపై చక్కర్లు కొట్టాయి. మొత్తం నాలుగు సుకోయ్ యుద్ధ విమానాలు హైవేపై కనువిందు చేశారు. వీటితో పాటు హాక్ కు సంబంధించిన హెలికాప్టర్లు, డోర్నియర్ ఎ1 32 యుద్ధ విమానం హైవేపై చక్కర్లు కొట్టింది. - అత్యవసర పరిస్థితులలో విమానాలు కిందకు దిగడానికి 16 నెంబర్ జాతీయ రహదారిపై కొరిశపాడు మండలం పిచికల గుడిపాడు వద్ద 4.1 కిలోమీటర్ల మేర నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రాంతంలో ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్‌ను సోమవారం భారత వైమానిక దళం అధికారులు నిర్వహించారు. ట్రయల్ రన్ విజయవంతంగా జరగడానికి సుమారు 528 మంది పోలీసులతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి స్వయంగా భద్రతా ఏర్పాట్లను

పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా వాహనాలను దారి మళ్లించారు.ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ విజయవంతం అయ్యేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన జిల్లా ఎస్పీకి వైమానిక దళ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరదలు,భూకంపాలు, ప్రకృతి విపత్తులతో పాటు అత్యవసర పరిస్థితులలో విమానాలను మిగతా 2 లో ...

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నాం : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో పట్టణంలోని బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ పాఠశాలకు 198 మంది విద్యార్థులను కేటాయించగా నూరు శాతం హాజరయ్యారని అధికారులు కలెక్టర్‌కి వివరించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా సాగాయని జిల్లా కలెక్టర్ చెప్పారు.జిల్లా వ్యాప్తంగా 108 పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. తొలిరోజు తెలుగు, సంస్కృతం, ఉర్దూ పరీక్షలు జరిగాయన్నారు. 17,436 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయాల్సి ఉండగా 16,806 మంది హాజరయ్యారన్నారు. మిగిలిన పరీక్షలు సమర్థంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట స్థానిక మండల తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుముల సమక్షంలో టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం రంగాపురం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. అశోక్‌రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో టిడిపిలో చేరిన పి అశోక్ నాయక్, పి రాజునాయక్, యస్‌డి మౌలాలి, యమ్ పెద్ద సుబ్బారాయుడు, యమ్ చిన్న సుబ్బ రాయుడు, మల్లయ్య, మాబుమదర్ షా, చిన్ని, యేసేబు, చిన్న రాజులయ్య, రాజారావు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, ఆసుపల్లె శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టీడీపీ కార్యకర్త

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణ కృష్ణ బలిజ సంఘం సెక్రటరీ నిలిశెట్టి వెంకట్రావు దర్శి వైసీపీ శాసనసభ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. శివప్రసాద రెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి పాలన పై నమ్మకంతో పార్టీలో చేరికలు జరుగుతున్నాయని అన్నారు. వేంకట్రావు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం అభివృద్ధి బూచేపల్లి కుటుంబంతో సాధ్యం అని నమ్మి పార్టీలో చేరడం జరుగుతుందని అన్నారు.

ప్రచారం షురూ..

(మొదటిపేజీ తరువాయి)

పిల్లలు కోడళ్లు, వారి బంధు వర్గం కూడా ప్రచారంలో దిగారు. ఎన్నికల నోటిఫికేషన్ దగ్గర నుంచి మే 13 ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మధ్యలో దాదాపు రెండు నెలలు సమయం ఉండటంతో అభ్యర్థులు కూడా ఖర్చు భారం పెరిగే అవకాశం ఉంది. అయినా ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైకాపా, తెదేపా పార్టీలు ముందుకెళుతున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించాలనే సంకల్పంతో కోట్ల రూపాయలు ఇప్పటి నుంచే వెచ్చిస్తున్నారు. మొత్తం మీద సార్వత్రిక ఎన్నికల ప్రభావం గ్రామ గ్రామాన స్పష్టంగా కన్పిస్తుంది. ఇప్పటికే ప్రచారాన్ని ముమ్మరం చేసిన అభ్యర్థులు మున్ముందు ఏ స్థాయికి తీసుకెళ్తారో వేచి చూడాల్సిందే మరి.

టీడీపీ,జనసేన, బీజేపీ కూటమిదే అధికారం

- సీఎస్‌పురంలో ఉగ్ర సమక్షంలో 50 కుటుంబాలు టీడీపీలో చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఉగ్రనరసింహారెడ్డి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బతగిలింది. సోమవారం కనిగిరి టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి సీఎస్‌పురం మాజీ సర్పంచి మన్నేపల్లి రమణమ్మ, మన్నేపల్లి రవి, మన్నేపల్లి సురేష్, వైయస్ఆర్ సీపీ జిల్లా జాయింట్ సెక్రటరీ పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. సోమవారం టీడీపీ ఇన్‌చార్జి ఉగ్రనరసింహారెడ్డికి మన్నేపల్లి రమణమ్మ, మన్నేపల్లి సురేష్, రవి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి అనంతరం స్థానిక శివాలయం వీధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో సుమారు 50 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి ఉగ్రనరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీలో నుంచి టీడీపీలో చేరిన వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకాలు, అవినీతి, దోపిడి, కక్షసాధింపు, కుట్రపూరితంగా వ్యవహరించడం, రాష్ట్ర అభివృద్ధిని మరిచి ప్రజా సమస్యలను గాలికొదిలేశారని అన్నారు. రాష్ట్రంలో ఇసుక, మైనింగ్, లిక్కర్, విద్యుత్ ఛార్జీలు అనేకం వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత లక్షలాది కోట్లాది రూపాయలు దోచుకుతింటున్నారని అన్నారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిమ్జ్, ట్రిపుల్ఐటి, వెలుగొండ, ఇంటింటి కొళాయి వంటి పథకాలు మరిచి ప్రస్తుతం ఉన్న నాయకులు ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే మీకు సేవ చేయడానికి సేవకునిగా పనిచేస్తానని ఉగ్ర అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 1200 కోట్లతో కనిగిరిని అభివృద్ధి చేశానని తెలిపారు. ముఖ్యంగా ప్రజా సమస్యలను తెలుసుకొని వాటికోసం పోరాడుతానని అన్నారు. టీడీపీ తీర్థం పుచ్చుకున్న వారిలో బోయిన మాలకొండ్రాయుడు, మారెళ్ల రవి, నారాయణ, సంగిశెట్టి రమణయ్య, సంగిశెట్టి శ్రీను, బోయిన మహేంద్ర, తిరుమలశెట్టి కిరణ్‌కుమార్, మన్నేపల్లి

సురేష్ (బాబాయి), మన్నేపల్లి తిరుపతయ్య, నవీన్, మణికంఠ, దండేపల్లి వెంకటరత్నం, మన్నేపల్లి నవీన్, సంగిశెట్టి వెంకటరత్నం, గుర్రం నాగూర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి జె లక్ష్మీదేవి, టీడీపీ నాయకులు ఎన్‌సి మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, షేక్ అబ్దుల్లా, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, దాసరి మల్లికార్జున, జె లక్ష్మీదేవి, తోట చిన్న, బొబ్బూరి రమేష్, జి వెంకటరామరాజు, పాములపాటి నరసయ్య, కత్తులపల్లి వెంకటరెడ్డి, తిరుమలశెట్టి రాము, కార్తిక్, చావా సుబ్బయ్య, కంచర్ల సత్యం, బందారు మల్లికార్జున పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడం జరిగిందని పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్ కు సంబందించిన ఫోటోలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా ఎన్నికల నిబంధనల మేరకు తొలగించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆయా పార్టీల పాలసీల గురించి మాట్లాడుకోవచ్చు కానీ, వ్యక్తిగతంగా విమర్శలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. ఎలాంటి హింసాత్మక సంఘటన లకు తావులేకుండా ఎన్నికల మార్గదర్శకాలు కచ్చితంగా అమలు జరిగేలా రాజకీయ పార్టీలు జిల్లా యంత్రాంగానికి తమ వంతు సహకారం అందించాలన్నారు. రాజకీయ పార్టీలు తమ ప్రచార సమయంలో ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా లౌడ్ స్పీకర్స్‌ను వినియో గించాలని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్స్ వాడరాదని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటుక్ చేయడం జరిగిందని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు ఇచ్చే సమయంలో పోటీలో వున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తప్పనిసరిగా జిల్లాలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా అనుమతి తీసుకోవాల్సి వుందని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారంలో ర్యాలీలు నిర్వహించు కోవ దానిక, వాహనాలు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయ ఏర్పాటు, లౌడ్ స్పీకర్స్ ఏర్పాటు తదితర వివిధ అనుమతి కోసం సింగిల్ విండో క్లియరెన్స్ కోసం సువిధ సెల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్, రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఓటర్లను ప్రభావితం చేసే ఏ కార్యక్రమమైనా ఎన్నికల ప్రవర్తనా నియ మావళి ఉల్లంఘనగా పరిగణించ బడుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలోనున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించ రాదని, సభలు, సమావేశాలు, వాహనాలు అన్ని ముందస్తు అనుమతి పొందాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల్ క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, వైసీపీ ప్రతినిధి క్రాంతి కుమార్, బిజెపి ప్రతినిధి రాజశేఖర్, టిడిపి ప్రతినిధి ఎం. కాలేషా భేగ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్ బాషా, బిఎస్పీ ప్రతినిధి డి.ఎర్రయ్య పాల్గొన్నారు.

హైవేపై విమానాలు 'ఎమర్జెన్సీ ల్యాండింగ్'

(మొదటిపేజీ తరువాయి)

ల్యాండింగ్ చెయ్యడానికి అనువుగా 16 నెంబర్ జాతీయ రహదారిపై పిచికల గుడిపాడు వద్ద ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ నిర్మించడం జరిగిందన్నారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో ట్రయిల్ రన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, సోమవారం వైమానిక దళం అధికారులు నిర్వహించిన ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ కూడా విజయవంతం అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ట్రయల్ రన్ నిర్వహించడం జరిగిందన్నారు.ఎస్‌యు 30, హెచ్ఎడబ్ల్యు కే,ఎఎన్ 32, డోర్నియర్ మొదలగు ఎయిర్ క్రాఫ్ట్‌లతో ట్రయల్ రన్ నిర్వహించడం జరిగిందన్నారు.వీటిలో ఎఎన్ 32,డోర్నియర్ ఎయిర్ క్రాఫ్ట్‌లను ల్యాండ్ చెయ్యడం జరిగిందన్నారు. ఈ ట్రయల్ రన్ వలన జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన దారులకు ఆటంకం కలగకుండా వాహనాలను దారి మళ్లించడం జరిగిందన్నారు. భారీ వాహనాలను పార్కింగ్ ఏరియాలో నిలుపుదల చేయడం జరిగిందన్నారు. రన్వేకు ఇరువైపుల కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.వైమానిక దళం, పోలీస్ శాఖ కలిసి చేపట్టిన విజయవంతం విజయవంతం అయిందన్నారు. దీనికి ప్రజలు వాహనదారులు కూడా ఎంతగానో సహకరం చారన్నారు. జాయింట్ కలెక్టర్ సి. హెచ్ శ్రీధర్, వైమానిక దళ అధికారులు, అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

యడవల్లి సమీపంలో విషాదం

- క్వారీ గుంతలో ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : క్వారీ గుంతల్లో ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన మండలంలోని ఎడవల్లి సమీపంలో గల బలిజపల్లె రోడ్డులోని క్వారీ కుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. వివరాల ప్రకారం ఎడవల్లి సమీపంలోని బలిజ పల్లె కుంట వద్ద ఆదివారం ఇద్దరు చిన్నారులు చేపలకు వెళ్లి, నీళ్లలో ఈత కొడుతూ ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. సమాచారం అందిన వెంటనే దోర్నాల ఎస్ఐ అంకమారావు సంఘటనాస్థలికి చేరుకుని మృత దేహాలు బయటకు తీసారు. పెద్ద దోర్నాల మండలం ఇందిరా నగర్‌కు చెందిన ప్రసాద్ కుమారుడు అంజి(12) లాలు కుమారుడైన వలి (8) ఆదివారం మధ్యాహ్నం ఈత కొట్టేందుకు ఎడవల్లి సమీపంలోని బలిజపల్లి వెళ్లే దారిలో కొండ వద్ద ఈత కొట్టేందుకు వెళ్లారు. క్వారీ గుంట ఎక్కువ లోతుగా ఉండటంతో ఈత కొట్టేందుకు చేతకాక ఇరువురు మృతి చెందారు. పెద్ద దోర్నాల ఎస్సై అంకమ్మరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నగరంలోని 15వ డివిజన్ (సంతపేట) నందు డివిజన్ చెందిన ఆర్యవైశ్య వైసీపీ నాయకులు కనమర్లపూడి హరిప్రసాద్, కొంకిమాళ్ళ శ్రీని వాసరావు, టి రంగస్వామి, ము వ్వల నాగరాజు, నూకల శ్రీనివా సరావు, దేవకి శ్రీనివాసరావు, పి రవి కుమార్ గార్లకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరడం జరిగింది. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు అనుచరులు 65 మందికి జనార్ధన్ కండువాలు కప్పి స్వాగతం పలకడం జరిగినది. ఈ కార్యక్ర మంలో మాగుంట రాఘవరెడ్డి, దూండి రాకేష్,మంత్రి శ్రీనివాసరావు,మలగా రమేష్,కొల్లిపల్లి సురేష్, కొప్పురావూరి సురేష్, పప్పిశెట్టి భాస్కర్,ఆర్యవైశ్య నాయకులు,డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు: సిఐటియు జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం ఒంగోలు సిఐటియు ఆఫీసు నందు కాలం సుబ్బారావు అధ్యక్షత న జరిగింది. కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ కాలంలో ఉద్యోగులకు ,కార్మికుల కు ,ప్రజలకు వ్యతిరేక చట్టాలు తీసుకు రావటం జరిగింది. 44కార్మిక చట్టాలు రద్దుచేసి 4లేబర్ కోడ్లు వచ్చాయి. 2019 మోటార్ వెహికల్ చట్టం ,2020 విద్యుత్ చట్టం ,హిట్ అండ్ రన్ చట్టం ,ఉపాధి హామీ ని నిర్వీర్యం చేసే విధానం ,సిఏఏ ,ఎలక్ట్రోరల్ బాండ్లు ,ధరల పెరుగుదల ,ఫెడరల్ వ్యవస్థ ను నాశనం చేయటం తదితర విషయాలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయటంలో వైఫల్యం ఉంది.అలానే రైతులకు మద్దతు ధర కల్పించటంలో రైతులకు ఇచ్చిన హామీ తుంగలో తొక్కింది. ఈనేపథ్యంలో కేంద్రంలో మతోన్మాద బిజెపి ని ప్రజలందరూ వ్యతిరేకించాలని ఉమామహేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఈసమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ ,సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి ,బంకా సుబ్బారావు ,జివి రాగయ్య ,పిసి కేశవరావు ,ఈదర అన్నపూర్ణ ,పారా శ్రీనివాసరావు ,తాండవ రంగారావు ,డికెయం.రఫీ ,టి.మహేష్ ,చిరంజీవి ,పి.ఆంజనేయులు ,టి.ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి గ్యారేజ్ సిబ్బందికి అలవెన్సులు చెల్లించాలి

-ఆర్టీసి ఇయు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు

-నెల్లూరు జోన్‌లో ఉన్న 31 డిపోల గ్యారేజ్ సిబ్బందితో ఒంగోలులో జరిగిన సదస్సులో తీర్మానం

విశాలాంధ్ర-ఒంగోలు: ఏపియస్ ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం చేయక ముందున్న గ్యారేజ్ అండ్ ట్రాఫిక్ సిబ్బందికి ఇచ్చే అలవెన్సులు,ఇన్ సెంటివ్ స్కీమ్ను ను,అలాగే ప్రధానంగా విలీనం కు ముందున్న రిఫరల్ ఆసుపత్రి వైద్య సౌకర్యాలు పాతపద్ధతిలో ఉండేలా ప్రభుత్వం,ఆర్టీసి మేనేజ్ మెంటు చర్యలు తీసుకోవాలని,ఆర్టీసి ఉద్యోగు లుకు 24/7విధులు నిర్వహించే పద్ధతి ఉన్నందున విలీనంకు ముందున్న గ్యారేజ్ సిబ్బందికి ఇచ్చే నైట్ షిఫ్ట్,టీ అలవెన్సులతో పాటు విలీనంకు ముందున్న అన్ని అలవెన్సు లు చెల్లించాలని ఏపిపిటిడి(ఆర్టీసి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేసారు.సోమవారం నెల్లూరు జోన్ లో పరిధిలో ఉన్న 27 డిపోలు గ్యారేజ్ సిబ్బంది మరియు నెల్లూరు నాన్ ఆపరేషన్ సిబ్బంది తో కలిపి పట్టణంలో ఉన్న కాపుకళ్యాణ మండపంలో ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి దాసరి బాబుసామ్యూల్ ఆధ్వర్యంలో జోనల్ అధ్యక్షులు వాకా రమేష్ అధ్యక్షతన గ్యారేజ్ ఉద్యోగుల సదస్సు జరిగింది. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రకాశం జిల్లా ఆర్టీసీ ప్రజారవాణాఅధికారి (డిపిటిఓ) బమ్మిడి సుధాకర్ మాట్లా డుతూ గ్యారేజ్ ఉద్యోగులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్క రించేందుకు కృషిచేస్తానని,స్పేర్ పా ర్ట్సు ఇబ్బంది లేకుండా సరిపడా సప్ల యి చేయడమే కాకుండా సిబ్బందికి మారుతున్న టెక్నాలజీలకు అనుగు ణంగా టూల్స్‌ను సప్లయిచేసెలా చూస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 129 ఆర్టీసీ డిపో గ్యారేజ్ లలో పనిచేస్తున్న మెంటినెన్సు సిబ్బందికి విలీనం కు ముందు ఉండి ఇప్పుడు తొలగించిన టెక్నికల్ అలవెన్సును, ఆయిల్ పొదుపుపై ఇచ్చే ఇన్సెంటివ్ లు,మార్గమధ్యలో బస్సులు ఆగిపోతే ఆబస్సులు రిలీఫ్ డ్యూటీలకు వెళ్లే సిబ్బందికి ఇచ్చే ఓవర్ టైమ్ (ఓటి) అన్ని పునరుద్ధరించాలని రాష్ట్రకమిటి తరుపున ఏపిజేఏసి అమ రావతి ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రభు త్వం దృష్టికి,ఆర్టీసి మేనేజింగు డైరెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లామని,అలాగే ఇతరకేటగిరులలో ఉన్న సిబ్బందిలో డ్రైవర్లు కు తొలగించిన ఆయిల్ ఇన్సెంటివ్ లను,మహిళా కండక్టర్లకు ప్రతినెలా ఇచ్చే హెల్త్ అలవెన్సును రూ.200 లు, మెయింటెన్స్ సిబ్బందికి ఇచ్చే టెక్నికల్ అలవెన్సు రూ.200 విలీనం కు ముందు ఇచ్చే వారని తొలగించిన విటిని సాధించు కొనేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈసమా వేశంలో ఆర్టీసి ఇ.యు రాష్ట్ర ఆర్గనై జింగు కార్యదర్శి బి.కోటేశ్వరరావు, సిహెచ్. సహాయ కార్యదర్శి స్వరూ పారాణి, జోనల్ జాయింటు సెక్రటరీ బెజవాడ రవి, మెంటినెన్సుకమిటి మెంబర్ కొండల రావుతోపాటు జోన్ లో ఉన్న నెల్లూరు ,గుంటూరు,ప్రకాశం,బాపట్ల,పల్నాడు జిల్లాలకు చెందిన జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు,జోనల్ కమిటి నాయ కులు, నెల్లూరు జోనల్ వర్కుషాప్ నుండి అధిక సంఖ్యలో మెంటినెన్సు విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.

నా భర్త కుటుంబం నుండి రక్షణ కల్పించండి

-రెండు నెలల నుండి నా భర్త కనిపించడం లేదు

-వైజాగ్ జాహ్నవి నీట్ అకాడమీ జనార్ధన్ భార్య చిత్ర వేడుకోలు

విశాలాంధ్ర -ఒంగోలు: తన భర్త స్టూడెంట్ తో అక్రమ సంబంధం పెట్టుకుని గత రెండు నెలలుగా కనిపించడం లేదని, తన భర్తకు సంబంధించిన వాళ్ళు తనను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానిక వైజాగ్ జాహ్నవి నీట్ అకాడమీ డైరెక్టర్ పి జనార్ధన్ భార్య చిత్ర కన్నీటి పర్యంతమయ్యారు. అకాడమీ ఆవరణములో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిత్రా మాట్లా డుతూ పది సంవత్సరాల క్రితం తమకు వివా హమైంది. 2016లో తాము ఇద్దరం కలిసి వైజాగ్ జాహ్నవి నీట్ అకాడమీ ఒంగోలులో ఏర్పాటు చేసుకొని నిర్వహిస్తున్నామన్నారు. 2017 బ్యాచ్ లోని మోపాడుకు చెందిన హరి చందన అనే విద్యార్థిని తో తన భర్త అక్రమ సంబంధాన్ని ఏర్పరచు కున్నారు. బీడీఎస్ సీట్ తీసుకొచ్చుకొని ప్రస్తుతం అమలాపురంలో చదువుతుంద న్నారు. గత రెండు నెలల నుండి తన భర్త కని పించడం లేద న్నారు. హరిచందన తండ్రి తనను వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త కుటుంబంతో వారితో పాటుగా, తన భర్త మేనమామ మల్లాది శ్రీనివాసరావు తనను కాలేజీకి వదిలిపెట్టి వెళ్ళాలని బెదిరిస్తున్నారు. తనకు ఎస్పీ దగ్గరుండి, లాయర్లు జడ్జిలు కూడా తెలుసు అని బెదిరిస్తున్నారని వాపోయారు. ఈపాటికి స్పందన కార్యక్రమంలో తాను జిల్లా అధికారుల దృష్టికి సమస్యలు తీసుకుపోయానని అన్నారు.

అంతేకాకుండా తన భర్తకు రూ.5 లక్షలు అప్పుగా ఇచ్చిన ఈశ్వర్ అనే వ్యక్తి కూడా తనను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తన భర్త కుటుంబం నుంచి రక్షణ కావాలని, అకాడమీ తనకి దక్కేలా చర్యలు తీసుకోవాలని చిత్ర కోరారు.

వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజాగళం

- ప్రజాగళానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

-ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : వైకాపా విధ్వంసక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజాగళం సభ నాంది పలికిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ చిలకలూ రిపేట బొప్పూడిలో జరిగిన బిజెపి-టిడిపి-జనసేన ఉమ్మడి కూటమి ప్రజాగళం సభకు హాజరైన నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి మహాసభ నభూతో నభవిష్యతు అన్నట్లుగా సమిష్టి కృషితో సమిష్టిగా విజయవంతం కావడం రాష్ట్రానికి శు భసూచకమని అన్నారు. దాదాపు 100 ఎకరాలకు పైగా సభకు ఏర్పాటు చేసిన స్థలం నిండిపోయి,జాతీయ రహదారిపై 12 కిలో మీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ కాబడి 3లెట్లు ప్రజలు బయటే ఉండిపోయారన్నారు. ప్రజాగళం సభ విజయంతో తా డేపల్లి ప్యాలెస్‌కు బీటలు వారాయన్నారు. రానున్న ఐదు సంవత్సరాల నవ్యాంధ్ర భవిష్యత్తు కు చాలా కీలకమని,డబుల్ ఇంజిన్ సర్కార్ తోడ్పాటుతో రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని రాష్ట్రానికి ప్రజలకు కేంద్రంలో మూడోసారి ఏర్పడనున్న ఎన్డీఏ ప్రభుత్వంతో పాటు తాను కూడా అండగా ఉంటానని ప్రధాని హామీ ఇవ్వ డం ప్రజలకు ఎంతో ఊరటను, సంతోషాన్ని విశ్వాసాన్ని కలుగజేసిందన్నారు. రాబోయే 57 రోజులు పనిచేసి రాష్ట్రం పూర్వవైభవం కోసం కృషి చేద్దామని, ప్రజాగ ళానికి కదలి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక డిపి పాలిటెక్నిక్ కళాశాలలో చెన్నైకి చెందిన గోద్రెజ్ కన్జ్యూమర్స్ కంపెనీ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించినారు. అందులో పేస్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కంపెనీ వారు మొదటగా వ్రాత పరీక్ష టెక్నికల్ టెస్ట్ మరియు హెచ్ఆర్ ఇంటర్వ్యూలు ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినది .ఈ ప్రాంగణం ఎంపికల్లో పేస్ పాలిటెక్నిక్ కళాశాల నుండి విద్యార్థులు ఆరుగురు సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన విద్యార్థులకు వార్షిక ఆదాయం మూడు లక్షలు ఇవ్వటం జరుగుతుంది ఈ సందర్భంగా పేస్ పాలిటెక్నిక్ కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎం శ్రీధర్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి కోటి రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించుటకు అవసరమైన ట్రైనింగ్ ను మొదటి సంవత్సరం నుండి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి గారు డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే రూపా అక్కేష్,ప్లేస్మెంట్ ఆఫీసర్ బి రామరాజు వర్మ మరియు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

రైలు కిందపడి వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు రైలులో ప్రైవేటు కాంట్రాక్టు పద్ధతిలో సమోసాలు, వాటర్ బాటిల్స్ విక్రయించే షేక్ సమ్మర్ (45) అని రైల్వే పోలీసులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరి యా వైద్యశాలకు తరలించారు. ఘటనపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సెక్టార్ అధికారులదే ప్రధాన భూమిక

విశాలాంధ్ర-పర్చూరు: ఎన్నికల నిర్వహణలో ప్రధాన భూమిక సెక్టార్ అధికారులదే అని బాపట్ల ఆర్డీఓ, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గంధం రవీందర్ తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ స్థాయిలోని సెక్టార్ అధికారులకు ఈవీఎంలపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈవీఎంలు అవాంతరాలు లేకుండ పని చేయ టటానికి శిక్షణ దోహదపడుతుందని తెలిపారు. కార్య క్రమంలో ఏఈఆర్ఓలు సుబ్బయ్య, సంధ్యశ్రీ, నాగ రాజు, మెహర్‌కుమార్, ప్రమీల, ఫణీంద్రబాబు ఉన్నారు.

పేదల అభివృద్ధిని కాంక్షించే 'నందిగం'కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పర్చూరు: బాపట్ల ఎంపి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నందిగం సురేష్‌ను పర్చూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రతినిధులు సోమవారం ఎంపి కార్యాలయంలో నందిగంను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. పేదల అభివృద్ధిని కాంక్షించే నందిగం సురేష్ అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కట్టా రత్నంరాజు, జిల్లా అధ్యక్షులు మైలా చిన్ననాగేశ్వరరావు, ప్రతినిధులు కూరాకుల ఇస్సాకుబాబు, కొణతం నాగేశ్వరరావు(సిరిల్), బండి రాంబాబు ఆకాంక్షించారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రశాంతంగా పదవ తరగతి సోమవారం పరీక్ష మొదలయ్యాయి. విద్యార్థిని విద్యార్థులు సంవత్సర కాలం చదివి మొదటి రోజు కావడంతో విద్యార్థులు కొంత కంగారు పడ్డప్పటికీ పరీక్ష ఉత్సాహంగా పూర్తి చేశారు. మొత్తం వెలిగండ్లలో 413 నుండి విద్యార్థులకు గానూ ఏ సెంటర్ నందు 208, బి సెంటర్ నందు 199 హాజరు కాగా ఆరుగురు గైర్హాజరయ్యారని ఎంఈఓ దాస్ ప్రసాద్ తెలిపారు.

ఎన్నికల కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్ ఎన్నికల కేంద్రా లను పరిశీలించి తీవేసు

కోవాల్సిన జాగ్రత్తలపై ఎమ్మార్వో, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎన్నికల కేంద్రాల వద్ద ప్రజలు తమ ఓటు హక్కును వినియోగం చేందుకు వచ్చిన వేళ వారికి కావలసిన మౌలిక సదుపాయాలు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏఈ బాలకృష్ణ, వీఆర్వోలు పెద్దల సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రేపు జరగబోయే ఎన్నికల్లో వైయస్సార్సీపి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి కలసికట్టుగా, ఏకతాటిపైన నడిచి వైయస్సార్ పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలని ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాడిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం

ఎదురుగా వైఎస్ఆర్సిపి నూతన కార్యాలయం పెద్ద దోర్నాల వైయస్సార్సిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ రిబ్బన్ కత్తిరించి వేదమంత్రాలు నడుమ,వేద పండితుల వేద మంత్రాల ఉచ్చారణలతో లాంఛనంగా ప్రారంభించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని మండల స్థాయి నాయకుల నాయకత్వంలో తాను పార్టీ కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, మాజీ జెడ్పిటిసి అమ్మి రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట రమణారెడ్డి, మండల అధ్యక్షురాలు గుమ్మ పద్మజయల్లేష్,మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరు హరిక, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, మాజీ వైస్ ఎంపీపీ యక్కంటి వెంకటేశ్వర్రెడ్డి, గంటవారిపల్లి సర్పంచ్ భర్త యక్కంటి వెంకటేశ్వర్రెడ్డి, బొమ్మలాపురం ఎంపీటీసీ భర్తలు, కీక్కూరి నారాయణరెడ్డి, మరియు పొందుగుల వెంకటేశ్వర్రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి, జడ్పిటిసి భర్త చంద్రకాంత్నాయక్, జమ్మి దోర్నాల సర్పంచ్ కె.రామయ్య, చిన్న గుడిపాడు ఎంపీటీసీ రాజకృష్ణ, చిన్న దోర్నాల నూర్ భాషా డైరెక్టర్ కాశీం పీరా, జంకె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కోసం పైరవీలు

ముమ్మరంగా ప్రయత్నిస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : రానున్న ఎన్నికల్లో అధికార పార్టీని గెలిపించుకునేందుకు నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌లు సేకరించేందుకు ఉద్యోగులకు గాలం వేసే ప్రయత్నం ఉద్యోగ సంఘ నాయకులు ప్రారంభించినట్టు సమాచారం. విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఎవరు ఏ పార్టీకి అనుకూలంగా చేయరాదని ఎన్నికల నిబంధనలు చెబుతున్నాయి. అయినప్పటికీ ఉద్యోగులకు ఎరవేసేందుకు ఉద్యోగం సంఘ నాయకులు రంగంలో దిగారు. ఓ ప్రజా ప్రతినిధి వద్ద విధులు నిర్వహించిన సంఘ నాయకులు ప్రస్తుత ఎన్నికల కోసం ముమ్మర ప్రచారం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నాయకులు గత ఎన్నికల్లో కూడా పోస్టల్ బ్యాలెట్లు సేకరించి వైయస్సార్ పార్టీకి అనుకూలంగా చేసినట్లు వారే ప్రకటనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉద్యోగులకు గాలం వేసే పనులు ఉన్నట్లు ఉద్యోగ వర్గాల్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ సంఘ నాయకులకు అనుకూలంగా పనిచేస్తుంటారు. వారు ఆ విధంగా లేకుంటే వారికే నా సమస్యలు వచ్చినప్పుడు వారి ఇబ్బందులకు గురవుతారని వారి మాటలు వింటారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా ఉద్యోగ సంఘ నాయకులు అధికార పార్టీకి అనుకూలంగా పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఎన్నికల నిఘాధికారులు వీరిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఉద్యోగుల భావిస్తున్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఎంపీడీవో బి శంకరరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో ఎన్నికలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వాల్ పోస్టర్లు, కటౌట్స్, బ్యానర్లు, జెండాలు తొలగించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల దేనన్నారు. ఎన్నికలలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, వాలంటీర్లు పాల్గొనరాదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడి నిర్మాణానికి దారపనేని భూరి విరాళం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గల జంగాలపల్లి గ్రామంలో గంగమ్మ తల్లి దేవస్థాన నిర్మాణానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్ 1,01,016 రూపా యలు విరాళం ప్రకటించారు. ఈ మేరకు ఆయన క్యాంపు కార్యాలయంలో విరాళా లకు సంబంధించిన బ్యాంకు చెక్కును గుడి

కమిటీ నిర్వాహకులైన మానం వెంగయ్య, చెనిగల వెంకటరత్నం, చెనిగల రవి, మానం వెంగళ రావులకు అందజేశారు. గుడి నిర్మాణానికి భూరి విరాళం అందజేసిన దారపనేని నీ వారు అభి నందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కవులూరి కాజా రంతుల్లా, షేక్ చిన్న హజరత్, షేక్ పత్తు మస్తాన్, దారపనేని నర్సింలు, మట్లే రాహుల్ యాదవ్, వైఎంకె రాయుడు పాల్గొన్నారు.

ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పి.ఆంజనేయులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వై నాగరాజు కు సీఐగా పదోన్నతి రావడంతో గుంటూరు ఐజి

ఆఫీస్‌కు రిపోర్ట్ చేశారు. నూతన ఎస్ ఐ ఆంజనేయులు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూస్తానని చెప్పారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

విశాలాంధ్ర-పర్చూరు: పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైనాయి. మండల లో మొత్తం 728 మంది విద్యార్థులకు 713 మంది హాజ రైనారని ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. అన్నం భోట్లవారిపాలెం జడ్పీ స్కూల్‌లో 70 మందికి 63 మంది, పర్చూరు వైఆర్ హైస్కూల్‌లో 191 మందికి 188 మంది, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో 241 మందికి 239 మంది, నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ నందు 226 మంది విద్యార్థులకు 223 మంది హాజరైనారని, తెలుగు పరీక్షకు 15 మంది గైరుహాజరు అయ్యారని ఎంఈఓ తెలిపారు.

దర్శి : దర్శిలో 10 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 8 పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ అధికారి కే రఘురామయ్య తెలిపారు. 1564 విద్యార్థులు ఏర్పాటు చేశామని 34 విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. 160 మంది ఇన్విజిలేటర్లను నియమించి పరీక్షల నిర్వహించడం జరిగిందని అయన అన్నారు. తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు.

టీడీపీ అభ్యర్థి 'ఉగ్ర' గెలుపే నా ధ్యేయం

కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపే నా ధ్యేయంగా పనిచేస్తానని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక సింగల్ విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరాం రెడ్డి నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. దారపనేని మాట్లాడుతూ 2009లో ఉగ్ర ఎమ్మెల్యేగా గెలిచిన అప్పటి నుండి తనకు అత్యంత సన్నిహి తంగా ఉండేవారని ఈ నేపథ్యంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రెండు పర్యాయాలు బాధ్యతలు అప్ప చెప్పారని అన్నారు. 2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఉగ్రకు మద్దతుగా తన వంతు గెలుపుకు కృషి చేశానన్నారు. అదేవిధంగా 2024లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో

టిడిపి అభ్యర్థి ఉగ్ర గెలుపు కొరకు తాను శాయశక్తుల కృషి చేస్తానన్నారు. త్వరలో ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్రను సంప్రదించి మండల పార్టీ ఆధ్వర్యంలో తన మిత్రబృందంతో ఆత్మీయ సమావేశం నిర్వహించి టిడిపి బలోపేతానికి అభ్యర్థి ఉగ్ర, ఎంపీ మాగుంటల విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనవి.మండలంలో పూనూరు,యద్దనపూడి, ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ సిహెచ్ గోపి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాస్ కాపీయింగ్ జరగకుండా,ఎలాంటి పొరపాటు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఏర్పాటు చేశామన్నారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూనూరు పరీక్షా కేంద్రంలో పూనూరు, గన్నవరం, అనంతవరం,జాగర్లమూడి ఉన్నత పాఠశాలల విద్యార్థులు 107 మందికి గాను 102 మంది హాజరు కాగా,యద్దనపూడి పరీక్షా కేంద్రంలో యద్దనపూడి ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల విద్యార్థులు 134 మందికి గాను 132 మంది హాజరయ్యారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద యద్దనపూడి ఎస్సై జీవి చౌదరి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.యద్దనపూడి పరీక్షా కేంద్రం చీఫ్ జి.శివ లింగారావు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు రావి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన హనిమిరెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి సోమవారం పరామర్శించారు.ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన వంటరి చిన్న యేసు,కొనిదెన గ్రామానికి చెందిన షేక్ బ్రహ్మం వలి భార్య అనారోగ్యంతో బాధపడుతూ నరసరావుపేటలోని శశిధర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.వీరిని హనిమిరెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లు అడిగి తెలుసుకున్నారు.ఈయన వెంట బాపట్ల పార్లమెంట్ యూత్ అధ్యక్షులు కల్లి ఆంజనేయ ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పేదల వైద్య సేవలకు నోవా ఆసుపత్రి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పేదలకు మెరుగైన వైద్యం అందించడం కోసం మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభించడం అభినందించతగ్గ విషయం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం శామ్యూల్ మోజెస్ అన్నారు. స్థానిక హరిప్రసాద్ నగర్‌లో నూతనంగా ప్రారంభించిన నోవా ఆసుపత్రి ప్రారంభ వేడుకల్లో దైవజనులతో పాటు పాల్గొన్నారు. వైద్యులు నోవా అజయ్ కుమార్,రమా ఎంజిలీనాలు మాట్లాడుతూ పేదలకు ఉచిత ఓపీతో పాటు మెరుగైన వైద్య సేవలను ఇరవై నాలుగు గంటలూ అందిస్తామన్నారు. అన్ని ఆధునిక సౌకర్యాలు ఉన్న ఆసుపత్రి ప్రారంభించడం సంతోషకరంగా ఉన్నదన్నారు. దైవ జనులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కూటమికి పట్టంకట్టనున్న ప్రజలు

టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి ప్రజలు పట్టం కటేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని,రాష్ట్ర వ్యాప్తంగా వన్ సైడ్ ఎలక్షన్ జరగబోతున్నాయని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధమయ్యారని దీనికి ప్రత్యక్ష సాక్ష్యం బొప్పూడి సభ అన్నారు.ప్రజాగళం సభ చరిత్ర సృష్టించిందన్నారు.ప్రజలు తరలి తొండోపతండాలుగా తరలివచ్చారన్నారు. జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు నిర్ణయించుకున్నారని నిన్నటితో తేలిపోయిందన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజాగళం సభకు లక్షల్లో జనం వచ్చి తమ మద్దతు తెలిపారు.జగన్ రాష్ట్రం నుంచి పారిపోయేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.జగన్ రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ సర్వనాశనం,ఆయన వికృతి క్రీడకు అన్ని వర్గాల ప్రజలు బలైపోయారన్నారు. వైఎస్సార్‌సీపీ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలు వేరు కాదు.ఈ రెండు పార్టీలు ఒకే కుటుంబానికి చెందినవన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అభివృద్ధిలో పోటీ పడాల్సిన రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి వైకాపా మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారని ధ్వజమెత్తారు.జగన్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వారికి అర్థమైందన్నారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72శాతం పూర్తి చేసిందిని, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ ను అడ్డుకుందన్నారు.రెండు శాతం పనులు కూడా పూర్తి చేయలేని దుస్థితికి వైసీపీ ప్రభుత్వం వెళ్ళిందన్నారు.వైఎస్సార్ సీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అధ్వాన్నంగా మారాయని కనీసం ఉన్న గేట్లకు గ్రీజు పెట్టలేని దద్దమ్మ ప్రభుత్వం అన్నారు.జగన్ పాలన ఆర్థిక దుర్వినియోగం, అవినీతిలకు మారుపేరుగా మారిందని ఆరోపించారు. కలెక్టరేట్ కార్యాలయాలు,రైతుబజార్ భవనాలు, ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను జగన్ ప్రభుత్వం తనఖా పెట్టిందని విమర్శించారు. రాబోయో ఎన్నికల్లో తెదేపా,జనసేన, భాజపా కూటమి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో విజయం సాధిస్తామన్నారు.కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో తెదేపా జనసేన భాజపా కూటమి అధికారంలోకి రాబోతున్నాయన్నారు.త్వరలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు.

కంప్యూటర్ల బహూకరణ

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలోని ఎస్‌కేఆర్ మూగ చెవిటి పిల్లల ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఏపీ మెడ్ వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రారెడ్డి బహిరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాగ్యత వహించినటువంటి పాఠశాల ప్రిన్సిపల్ అంజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు ఏపీ మెడ్ వెస్ట్ వారు నాలుగు కంప్యూటర్లు, ఒక స్క్రీన్ ని,ఏర్పాటు చేశారని ఈ సుమారు రెండు లక్షల 40 వేల రూపాయల వరకు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏపీ మెడ్ వెస్ట్ కారు పివిటి లిమిటెడ్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ డి.వి. అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ మిడ్ వెస్ట్ క్వారీ మేనేజింగ్ డైరెక్టర్ వల్ల రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యను అభ్యసించేటువంటి విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఏదో ఒక పాఠశాలలో కంప్యూటర్లు ఇవ్వడం జరుగుతుందని అలాగే ఈ సంవత్సరం కూడా అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్, హెచ్ఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మహబూబ్ బాషా, హెచ్ఆర్ కొండలరావు మెడ్ వెస్ట్ క్వారీ గ్రామీణ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ జెండా పేదలకు అండ

విశాలాంధ్ర - బల్లికురవ : తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడుతోనే పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గొట్టిపాటి పాల్గొని జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ జెండా పేద ప్రజలకు అండ దండ అని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీని స్థాపించారన్నారు. సైకో పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా దెబ్బ తిన్నారన్నారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కే.ఇజ్రాయిల్, గుంటుపల్లి ఎంపీటీసీ ధూళిపాళ్ల శ్రావణి పున్నారావు, మండల తెలుగు యువత దూళిపాళ్ల హను మంతరావు, సీనియర్ నాయకులు మల్లినీడి గోవిందరావు, పుచ్చకాయల సుబ్బరామయ్య, గొట్టిపాటి లక్షయ్య పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈగా వీరబ్రహ్మం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఏఇగా ఎస్ వీరబ్రహ్మం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటివరకు తాళ్లూరు ఏఇగా పని చేస్తూ ముళ్ళమూరుకు ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. సోమవారం ఏఇగా పూర్తిగా బాధ్యతలు చేపట్టినట్లు జిల్లా అధికారుల నుండి ఉత్తర్వులు అందాయి. దీంతో ఏఇగా బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ వేసవిలో వినియోగదారులకు రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐ సాంబయ్య, లైన్ మాన్ సోమలా నాయక్, మాసూం మస్తాన్, ఆంజనేయులు, కోటేశ్వరరావు ఉన్నారు.

పోలీసు ర్యాలీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న ఎన్నికల నేపథ్యంలో చీరాల ఒకటవ పట్టణ పోలీసులు సీఐ శేషగిరిరావు నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బలగాలు, పారా మిలిటరీ బలగాలతో కలిసి మండలంలోని పాత చీరాల రైల్వే గేటు నుండి కొత్తపాలెం మీదుగా స్వర్ణ గేట్ వరకు పోలీసు ర్యాలీ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరారు. ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షా సెంటర్ల వద్ద 144 సెక్షన్

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలో జరిగే పదో తరగతి పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు చీమకుర్తి పోలీసు వారు తెలియజేశారు. పాఠశాల విద్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు చీమకుర్తి పదవ తరగతి సెంటర్ వద్ద 200 కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి వెపన్స్‌తో గాని లేదా నలుగురు వ్యక్తులు మాట్లాడుకుంటున్నట్టుగానే ఉండకూడదని అలా ఉన్నట్లయితే తగిన చర్యలు తీసుకోబడుతుందని ఆ పాఠశాల సెంటర్లు గవర్నమెంట్ హై స్కూల్ చీమకుర్తి, ఏ.పీ. ఎస్.డబ్ల్యూ.ఆర్. యస్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, విద్యానికేతన్ హై స్కూల్, మన శశి హై స్కూల్, తదితర సెంట్రల్ వద్ద 18- 3- 2024 నుండి 30-3 -2024 వరకు ఉదయం తొమ్మిది గంటల దగ్గర నుంచి 12:30 వరకు ఎవరు కూడా తిరగవద్దని పోలీస్ వారు తెలియజేశారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-కనిగిరి : పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కనిగిరి మున్సిపాలిటీ, కనిగిరి రూరల్ పరిధిలో ఏడు కేంద్రాలను విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గాలి, వెలుతురు వచ్చేలా సౌకర్యాలు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించారు. కనిగిరి బాలికల ఉన్నత పాఠశాలలో 237 మంది విద్యార్థులు, బాలుర ఉన్నత పాఠశాలలో 240 మంది, సెయింట్ జోసెఫ్ 160 మంది, కంచర్ల వారి పల్లి 131 కంచర్ల వారి పల్లి ఏ సెంటర్ 150, కంచర్ల వారి పల్లి బి సెంటర్ 131 విద్యార్థులు, చింతలపాలెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ 200 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు 144 సెక్షన్ విధించి దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లను ముగించారు. పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం కావడంతో విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షకు హాజరయ్యారు.

'పది' పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా,పరీక్షల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకున్నారు.మండలంలోని నిజాంపట్నం జడ్పీహెచ్ఎస్, నిజాంపట్నం బీసీ గురుకుల పాఠశాల,కూచినపూడి ఎస్వీఆర్ఆర్ హై స్కూల్, అడవులదీవి జడ్పీహెచ్ఎస్‌లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో 612 మందికి 602 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి కె.హరిబాబు సోమవారం తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిజాంపట్నం ఎస్ఐ శ్రీనివాసరావు,అడవులదీవి ఎస్సై వెంకట రవి పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.అలాగే పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య సిబ్బంది వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించారు.మండలంలో పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాలను అధికారులు సందర్శించి పర్యవేక్షించారు.

సంక్షేమ పాలన వైసీపీతోనే సాధ్యం

- మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్

విశాలాంధ్ర-కనిగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు తిరిగి ప్రజలు పట్టాభిషేకం చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ ప్రజలు కోరారు. సోమవారం మున్సిపాలిటీ రెండవ వార్డు పరిధిలోని బీసీ కాలనీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ గెలుపు కోసం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పేరుతో సంక్షేమ పాలనను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహించారని దీంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తమ్మినేని సుజాత రెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, దేవకి సత్యవతి, శ్రీరామ్ సతీష్, దేవరాజ్, వైసీపీ నాయకులు డాక్టర్ పేరుగు మురళీకృష్ణ, పిచ్చిరెడ్డి, నాయిబ్ రసూల్, ఆదాం, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, యోగి రెడ్డి, కొండలరావు, కంటు గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికల విజ్ఞానం అవసరం

విశాలాంధ్ర - చీరాల : నేటి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజాస్వామ్యం ఎన్నికల విజ్ఞానం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని చీరాల ప్రజాసంఘాల ఐక్య వేదిక,ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు.చీరాల ప్రజా సంఘాల ఐక్యవేదిక,ఊరూరా జన విజ్ఞానం సంయుక్త ఆధ్వర్యంలో చీరాల సెయింట్ మార్క్స్ లూథరన్ కళాశాలలో సోమవారం అవగాహన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీలు గెలుపు కోసము అమలు కానీ హామీలను ఇస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్న చేస్తారని గతంలో ఇచ్చిన హామీలు ఒకటి అమలు చేయటం లేదని విమర్శించారు.భారత రాజ్యాంగం సర్వసత్తాక ప్రజాస్వామ్య సామ్యవాద సామ్యవాద,సెక్యులర్, రిపబ్లిక్ అని అన్నారు.చీరాలలో త్వరలో ఓటరు విజ్ఞానంపై వర్క్ షాప్ నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు.అనంతరం ఎస్ఎంఎల్జి కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ రాజనీతి శాస్త్ర పూర్వ కళాశాల ప్రిన్సిపాల్ రాజనీతి అధ్యాపకులు జి.ఎజ్రా రాజ్యాంగ నిర్మాణం రాజనీతి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మల్లెల రాజ్ కుమార్, పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అమలులో అధికారులు నిర్లక్ష్యం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఎన్నికల కోడ్ అమలు చేయడంలో ఎన్నికల అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో శనివారం సాయంత్రం ఎన్నికల కమీషన్ ఎన్నికల ఎన్నికల కోడ్ ను అమలు చేసింది.ఎన్నిక కోడ్ అమలైన 48 గంటలలో రాష్ట్రంలోని అన్ని పార్టీల చిహ్నాలు,జెండాలు,ప్రభుత్వ భవనాలకు పార్టీల రంగులను తొలగించాలని ఆదేశాలు జారీచేసింది. అయితే ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాలను త్రిపురాంతకం ఎన్నికల అధికారులు వాటిని లెక్కచేయకుండా నిద్రావస్థలో ఉన్నారు. అన్న సముద్రంలో గ్రామంలో తెలుగుదేశం జనసేన పార్టీల తోరణాలు తొలగించలేదు.మెడిపి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం పై నవరత్నాలు సంబంధించిన చిహ్నాలు, జగనన్న కాలనీ వద్ద ఏర్పాటు చేసిన శిలా ఫలకం యొక్క రంగులు, ప్రభుత్వ బియ్యం సరఫరా చేసే వాహనంపై ఉన్న చిహ్నాలు తొలగించలేదు.గణపవరం గ్రామంలో వైసిపి పార్టీకి సంబంధించిన జండా ,కరెంట్ స్తంభాలపై వున్న వైసిపి జండాలు,నూతన సచివాలయాన్ని వున చిహ్నాలు,ప్రస్తుతం సిబ్బంది ఉంటున్న సచివాలయం బోర్డు పై ఉన్న సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటం తొలగించలేదు. ఎందురివారిపలెంలో వైసిపి జండా తొలగించలేదు.వేల్లంపల్లి గ్రామంలో గోడలకు వైసిపి అభ్యర్థుల గోడ పత్రాలు,విశ్వనాథ పురం సొసైటీ పై వున్న వైసిపి మూడురంగులు నేమ్ బోర్డు, ఎస్సీ కాలనీలో ఉన్న వాటర్ టాంక్‌పై ఉన్న రంగులను తొలగించలేదు. గొల్లపల్లి గ్రామంలో నూతన సచివాలయంలో వున్న నవరత్నాల శిలాఫలకం, పశువైద్య శాల వద్ద వున్న వైసీపీ జెండా రంగులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ముసుగు వెయ్యక పోవడం గమనార్హం. దూపాడు గ్రామంలో జగనన్న కాలనీ వద్ద ఏర్పాటు చేసిన శిలా పలకం రంగులు,దివ్వేపల్లి గ్రామంలో నీటిసరఫరాకొరకు ఏర్పాటు చేసిన నీటి టాంక్ పై వున్న వైసిపి రంగులు తొలగించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు.

దీనిని బట్టి ఎన్నికల నియమావళి అమలు చేయడంలో త్రిపురాంతకం మండల పరిధిలో పనిచేసే ప్రభుత్వ అధికారుల పనితీరు అర్థం అవుతుంది.

వైసీపీలోకి చేరిన టీడీపీ,జనసేన నాయకులు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని టీడీపీ,జనసేన పార్టీల నుంచి వార్డు మెంబర్ షేక్ ఇమ్రాన్ సహకారంతో మండల పార్టీ కన్వీనర్ యల్లావుల ఏడుకొండల ఆధ్వర్యంలో పది మంది వైసీపీ పార్టీలో చేరారన్నారు.ఎమ్మెల్యే కోన రఘుపతి వారందరికీ కండువాలు కప్పి సాదరంగా వైసీపీ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన షేక్ సత్తార్ మాట్లాడుతూ ముస్లిలంకు తీరని అన్యాయం చేసిన బిజెపి పార్టీతో టీడీపీ,జనసేన పార్టీ కలవడం దాని వలన రాబోయే రోజుల్లో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరుగుతుంద న్నారు. ముస్లింలకు అనేక కీలక పదవులు ఇచ్చి గౌరవిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో పనిచేయటానికి తాము వైసీపీలో చేరుతున్నా న్నారు.ముస్లింలకు మేలు చేసే సత్తా ధైర్యం కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే కోన రఘుపతికి ఉందన్నారు.కోన రఘుపతి సారథ్యంలో మూడోసారి అత్యధిక మెజార్టీతో ఆయనను గెలిపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు అమీర్ బెగ్, మాజీ కో-ఆప్షన్ నెంబర్ తాజ్,ఎంపీటీసీ ఆసిఫ్ అలీ,కంకిపాటి నాగరాజు,అజీమ్ ఖాన్,వార్డు మెంబర్ కాలేషా,సేవా దళ్ కన్వీనర్ మనోహర్, వార్డు మెంబర్ పులుగు నాగరాజు రెడ్డి, గ్రామపెద్ద శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పాత కర్లపాలెం పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు 15 వార్డు బుర్ల లీలావతి పంచాయతీ బోర్డు మెంబర్ భర్త బుర్లా వీరయ్య, షేక్ బుడే సాహెబ్,పఠాన్ నూరుల్లా ఖాన్,అబ్దుల్ గఫూర్ తెలుగుదేశంపార్టీ నాయకులు పఠాన్ అహ్మద్ భాషా, పఠాన్ ఖాజా గార్ల ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు.

ఇంటింటికీ వెళ్లిన హెల్త్ సర్వే

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : వేసవి వేడిని తట్టుకునేలా ప్రజలు జాగర్తలు తీసుకోవాలని, ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఒంగోలు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎన్ ఎస్ ఎస్ విభాగం పలు కార్యక్రమాలకు చేపడుతున్నట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి తిరుమలరావు తెలిపారు. ఆరోగ్యం, పౌష్టికాహారం, హీట్ వేవ్స్ తదితర అంశాలను అవగాహన కల్పించే ఉద్దేశంతో సోమవారం ఒంగోలు పట్టణంలో ముంగమూరు రోడ్డులోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో వద్ద ఎన్ఎస్ఎస్ అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య కళాశాల విద్యార్థులు, హౌజ్ సర్జన్లు , పీజీ మరియు కళాశాల విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ భగీరథ ప్రారంభించారు. అనంతరం హెల్త్ సర్వే నిర్వహించారు. పలు గృహాల్ని, షాపుల్లో వారికి, మహిళలు అవగాహన కల్పించే దిశగా కార్యక్రమం సాగింది. ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు.వేసవి కాలంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను, ఆహారం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, 40 డిగ్రీలు దాటిన తరువాత వృద్ధులు, గర్భిణులు, పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. గతంలో ఎండల తీవ్రత ను బట్టి ఈ సారి కూడా వేడి తీవ్రత అధికంగా ఉంటుంది అని పని చేసే ప్రాంతాల్లో నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలి డా బి తిరుమల రావు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమ బిందు, డాక్టర్ సత్య, డా ప్రేమ, వెంకటేశ్వర్లు, రవి శంకర్, హౌజ్ సర్జను లు, డాక్టర్ అభిజిత్, డాక్టర్ తేజ, డాక్టర్ వినోద్, డాక్టర్ అనిల్‌లు పాల్గొన్నారు.

పది పరీక్షలు 375 మంది హాజరు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండల వ్యాప్తంగా పదిపరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. మండల పరిధిలో మొత్తం జూనియర్ కాలేజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా టెన్త్ విద్యార్థులు మొత్తం 376 విద్యార్థులకు 375 మంది హాజరయ్యారు. అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. కాగా ఆయా కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కేంద్రాల్లో అధికారులు తాగునీటి సరఫరా, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

- బాపట్ల ట్రైనీ డిఎస్పీ విద్యాశ్రీ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బాపట్ల ట్రైనీ డీఎస్పీ విద్యా శ్రీ అన్నారు.సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు బాపట్ల రూరల్ సీఐ హజరత్ బాబు సమక్షంలో చందోలు ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చందోలు, కప్పలవారిపాలెం, ఖాజీపాలెం, అలకాపురం, అల్లూరు గ్రామాల్లోని ప్రధాన రహదారులు, వీధుల్లో ర్యాలీగా పోలీస్ కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ విద్యా శ్రీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా పరంగా పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో సజావుగా జరగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సివిల్ పోలీస్ సిబ్బంది, బీఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అమలుకు సహకరించాలి

కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమ వారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ రాజకుమారి, కమీషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్వో పెద్ది రోజాతో కలసి ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల ఖర్చులు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించనప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని, 24 గంట ల్లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీల నాయకులు, ప్రభుత్వ ప్రచార పథకాల పోస్టర్లు తొలగించటం జరిగిందన్నారు. మంజూరు చేసిన అభివృద్ధి పనులలో ప్రారంభం కాని వాటిని నిలిపి వేస్తామని, జరుగుతున్న పనులు యధావి ధిగా కొనసాగిస్తారని అన్నారు. ఎన్నికల ఖర్చుకు సంబంధించిన రాజకీయపార్టీలు, అభ్యర్థు లు నిర్దేశించిన ఫార్మేట్‌లో ఎన్నికల ఖర్చుల పర్య వేక్షణ కమిటీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పార్ల మెంట్ అభ్యర్థికి రూ.95 లక్షలు, అసెంబ్లీ అభ్యర్థికి రూ. 40లక్షలు ఖర్చు చేసుకునే పరిమితి ఉందన్నారు. ప్రచార పోస్టర్లు, ప్రకటనల మ్యాటర్‌ను ముందుగానే ఎంసీఎంసీ కమిటీ వద్ద అనుమతి తీసుకొని పబ్లిష్ చేయాల్సి ఉంటుంద న్నారు. సంయుక్త కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మంగళగిరిలో 4000 వరకు తోపుడు బండ్లపై రాజకీయ పార్టీల ప్రతినిధుల బొమ్మలు, పేర్లు ఉన్నాయని వాటిని వెంటనే యజమానులు కవర్ చేయాలన్నారు. రహదారులపై ఏర్పాటు చేసిన బెంచీలపై ఉన్న రాజకీయ పార్టీల నాయకుల పేర్లను కవర్ చేయాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, ఆర్డీవో పి శ్రీఖర్, గుంటూరు పార్లమెంట్ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ అధికారి శివరామకృష్ణ, ఏఈఆర్ఓలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలోని సర్వేట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సోమవారం తెలుగు పరీక్షకు 162 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షల ప్రారంభానికి ముందు ప్రతి విద్యార్థి యొక్క హాల్ టికెట్లను గేట్ వద్ద చెక్ చేసి, కాపీలు లేకుండా పరీక్ష హాల్లోకి అనుమతించారు. బాలికలకు ప్రత్యేకంగా మహిళ ఉపాధ్యాయురాలతో తనిఖీ చేయించారు. విద్యార్థుల ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఈ సెంటర్లో 163 మంది పరీక్ష రాయవలసి ఉండగా 162 విద్యార్థులు పరీక్ష రాశారు. ఒక విద్యార్థి పరీక్షకు హాజరు కాలేదు. ఈ పరీక్ష కేంద్రాన్ని కొమరోలు మండలం 2 ఎంఈఓ బి.వెంకట రత్నం సందర్శించారు.

నగరంలో పెమ్మసాని వైబ్రేషన్స్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఇపుడు ఎక్కడ చూసినా మ్మసాని వైబ్రేషన్స్ కనిపిస్తున్నాయని ప్రముఖ వైద్యులు మన్నవ రాధా కృష్ణ మూర్తి (ఎండీ) చెప్పారు. స్థానిక బ్రాడీపేటలోని మన్నవ నివాసానికి వెళ్లిన టీడీపీ నాయకులు డా.పెమ్మసాని చంద్రశే ఖర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డా.మన్నవకు శాలువా కప్పి సత్కరించిన పెమ్మసాని కాసేపు ఆయనతో మాట్లాడారు. వైద్యునిగా మన్నవకు ఉన్న అనుభవం తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చించుకున్నారు. వైద్యులు రాధా కృష్ణ మూర్తి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ప్రజలందరూ చర్చించుకునే స్థాయి అందరికీ దక్కదని, ఆ స్థాయిలోనే ముందుకు వెళ్లాలని సూచించారు.

ప్రభుద్ధ రిపబ్లిక్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రభుద్ధ రిపబ్లికన్ పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థిగా జెల్డి అనిల్ కుమార్‌ను నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు తెలియజేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల కోసం జిల్లాలోని అభ్యర్థుల ఎంపిక, పార్టీ బలోపేతం, దళిత బహుజన సమస్యల పరిష్కారం వంటి అంశాలపై జిల్లా స్థాయి నాయకులకు సూచనలు సలహాలు అందించటం జరిగిందని తెలిపారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తనకు ఓటు వేసి తన విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. జాన్ బాబు, లింగంగుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం :బాజీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముస్లింల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమని మిర్చియార్డ్ మాజీ డైరెక్టర్ షేక్ చిన్న బాజీ అన్నారు. సోమవారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం కేటాయించిన వేల కోట్ల రూపాయలు నిధులు దారి మళ్లించి రాష్ట్ర ముస్లిం మైనార్టీలకు తీరని ద్రోహం చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పటానికి మైనారిటీలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. దైవదర్శనానికి హజ్ యాత్రకు వెళ్లే వారికి హజ్ హౌస్‌ల నిర్మాణం, వారికి సబ్సిడీలు, దుల్హన్ పథకం అందిస్తానని వాగ్దానం చేసిన జగన్‌రెడ్డి ముస్లింల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. కె.యం.ఇ హుస్సేన్, ఫుల్లా సుందరాంబాబు పాల్గొన్నారు.

జైనులను గుర్తించి,గౌరవించిన జగన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశంలోనే మొట్టమొదటి సారిగా జైన మతస్థులను గుర్తించి గౌరవించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు. వారి అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా జైన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే అందుకు నిదర్శనమన్నారు. జైన మతస్థులు 14 నెలల పాటు నిష్ఠగా నిర్వహించే 'వర్షిత తపస్య ఉపవాస దీక్షా మహోత్సవాలు' స్థానిక అరండల్‌పేట మూడవ లైను 1వ అడ్డరోడ్డులో ఉన్న పార్శ్వనాథ్ దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతు న్నాయి. ఈ సందర్భంగా సోమవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి విడదల రజిని తో కలిసి అప్పిరెడ్డి హాజరయ్యారు. ఆదినాథ్ భగవాన్, పార్శ్వనాథ్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అప్పిరెడ్డి మాట్లాడుతూ జైన మతస్థుల దీక్షాదక్షతను ప్రశంసించారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఈ పవిత్ర దీక్షల సందర్భంగా జైన మతస్థులను కలవడం శుభపరిణామంగా భావిస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగిన తనకు మీ వంటి సమాజ హితాన్ని కాంక్షించే మంచి మనస్సుల మద్దతు కావాలని కోరారు. గుంటూరు జైన సంఘం ప్రతినిధులు జయంతి లాల్, రాజేష్, పప్పు, ముకేష్, మహేంద్ర గులేచా, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ, గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బండా రవీంద్రనాథ్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు పోలూరి వెంకటరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, బూసిరెడ్డి మల్లేశ్వ రరెడ్డి, జగన్ కోటి తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిని అభివృద్ధికి కేరాఫ్‌గా మారుస్తా -యువనేత నారాలోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి: అభివృద్ధికి కేరాఫ్‌గా మంగళగిరిని మార్చడమే లక్ష్యమని, రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశమిస్తే అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని తటస్థ ప్రముఖులను సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత మంగళగిరి 8వవార్డుకు చెందిన ప్రముఖుడు అందే వెంకన్న నివాసానికి వెళ్లారు. ప్రధాన సమస్యలతో పాటు పద్మశాలి సామాజిక వర్గీయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంకన్న ప్రస్తావించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా తాను రాష్ట్రవ్యాప్తంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలపై లోతైన అధ్యయనం చేశానని, అధికారంలోకి వచ్చాక శాశ్వత పరిష్కారం చూపుతానని చెప్పారు. తర్వాత నవులూరు వెళ్లి యాదవ సామాజికవర్గ ప్రము ఖుడు, రైస్ మిల్లర్, ఇటుకల వ్యాపారి బత్తుల శ్రీనివాసరావును కలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము నిర్వహి స్తున్న వ్యాపారాల్లో ఎదుర్కొం టున్న సమస్యలను యువనేత దృష్టికి తెచ్చారు. నియోజకవర్గ పరిధిలో యాదవ సామాజికవర్గీయులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావించారు. బీసీలకు అన్ని విధాలా అండగా నిలిచేది టీడీపీనని, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. చివరగా యర్రబాలెం వెళ్లి ముస్లిం సామాజికవర్గ ప్రముఖుడు, ఆటోమొబైల్ వ్యాపారి సయ్యద్ బాజీ షేక్‌ను కలుసుకు న్నారు. అమరావతి నిర్మాణ పనులను నిలిపివేయడం వల్ల తమ గ్రామంలో ఎంతో మంది యువకులు నిరుద్యోగులుగా మారారని తెలి పారు. యర్రబాలెంలో షాదీఖానా నిర్మాణా నికి చర్యలు తీసుకోవాలన్నారు. లోకేష్ స్పంది స్తూ తమ నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పా టైన వెంటనే అమరావతి నిర్మాణ పనులను పరుగులు తీయిస్తారని, షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వైద్యులు, స్టాఫ్ నర్సుల వివరాలు నమోదు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయు ష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు, స్కానింగ్ కేంద్రాలలో పని చేసే వైద్యులు, స్టాఫ్ నర్సుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ కె.విజయలక్ష్మీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకొని సెంటర్ల రెన్యువల్స్‌ను నిలిపివేయబడతాయని అన్నారు.

కనిగిరి అభివృద్ధి ఉగ్రతోనే సాధ్యం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో సోమవారం టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి విజయాన్ని కోరుతూ సూపర్ సిక్స్ పథకాలపై ప్రచార కార్యక్రమాన్ని తెలుగుదేశం శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన కనిగిరి అభివృద్ధి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తోనే సాధ్యమని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలందరికీ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుల షేక్ జానీ, మోహన్, గుడిపాటి ఖాదర్, కరాటే యాసిన్, శ్రీను పాల్గొన్నారు.

త్వరగా కంట్రోల్ రూమ్‌ను పూర్తి చేయాలి

కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం సాయంత్రం కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్, ఒంగోలు కలెక్టరేట్ లో ఏర్పాటు చేస్తున్న కంట్రోల్ రూమ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేస్తున్న సోషల్ మీడియా సెల్, 24/7 కాల్ సెంటర్, ఫిర్యాదుల మానిటరింగ్ సెల్, రిపోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టం, ఎన్నికల వ్యయ విభాగాల ఏర్పాట్లను పరిశీలించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్వీప్ నోడల్ అధికారి రవి, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడుని కలసిన నూకసాని



విశాలాంధ్ర-ఒంగోలు: ఈ నెల 28వ తేదీ ఒంగోలులోని ఏ-1 కన్వెన్షన్ హాల్లో జరగనున్న తన కుమారుని వివాహానికి తప్పక హాజరు కావాల్సిన దిగా టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ టీడీపీజాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లి ఆయన నివాసంలో కలిసి వివాహ పత్రికను అందించి ఆహ్వానించారు.నూతన వధూవరులకు శుభాశీస్సులు అందించాలని ప్రత్యేకంగా కోరారు. నూతన వధూవరులను ఆశీర్వదిస్తానని హామీ ఇచ్చారు.

పిచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల పరిధిలోని ఆవలవారిపాలెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ తూము పిచ్చమ్మ అనారోగ్యం తో మృతి చెందింది. సోమవారం జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ సింగం వాణి తమ కార్యవర్గ సభ్యులతో కలిసి పిచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిచ్చమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు.ఇటీవల కాలంలో వచ్చిన జీవో ప్రకారం అనారోగ్యం కారణంగా కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.20000లు ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి వెంటనే ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సీత,అంజలి, లక్ష్మీ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కొల్లూరు: పదోతరగతి వార్షిక పరీక్షలు కొల్లూరు మండలంలో సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని కొల్లూరు బాలురు, బాలికోన్నత పాఠశాలలు, అనంతవరం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో తొలి రోజు 408 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయాల్సి ఉండగా, 40 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు విద్యాశాఖాధికారులు వెల్లడించారు.

ఎన్నికల నియమావళిని అమలు చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని ఎంపీడీవో సుగుణమ్మ తహసీల్దార్ ఎస్‌కే సాజిదాలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నిబంధనల పైపంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు దేశంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎక్కడ కూడా తమ అనుమతి లేకుండా బ్యానర్లు కానీ హోర్డింగులు కానీ పెట్టకూడదన్నారు. పోస్టర్లు బ్యానర్ల ను వెంటనే తొలగించాలన్నారు ఎన్నికలు నిబంధన పటిష్టంగా అమలు అమలు చేసేలా చర్యలుతీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం ఏవో పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు పాల్గొన్నారు.

చీరాల టీడీపీ తీరింతే..మారరంతే...

- కొండయ్య ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం
- పెరిగిన ఆశావహులు
- రోజుకో కొత్త పేరు
- సర్వేలతో శ్రేణుల్లో అయోమయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న ఎన్నికల సంగ్రామంలో దళపతులను ప్రకటిస్తూ అన్ని రాజకీయ పార్టీలు ముందు వరుసలో ఉన్నా యి. ఇప్పటికి ఉమ్మడిగా జట్టు కట్టిన తెదేపా, జనసేన,భాజపా పార్టీలు అభ్యర్థులను ఎంపిక చేస్తూ ప్రకటిస్తున్నాయి. పొత్తులో భాగంగా శాసనసభకు 144 స్థానాలలో పోటీ చేస్తున్న టీడీపీ మొదటి విడతలో 94 మంది,మలి జాబితాలో 34 మంది మొత్తం 128 మంది అభ్యర్థులను ప్రక టించింది.ఇంకా 16 స్థానాల్లో అభ్యర్థులను ప్రక టించవలసి ఉంది.అందులో చీరాల నియోజకవర్గం కూడా ఉంది.ఇప్పటికీ తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వాయిస్ మెసేజ్‌తో సర్వే నిర్వహిస్తూ ఫోన్లు వస్తున్నాయి.ఇందులో రోజుకొక్క కొత్త ఆశావాహుని పేరు తెరమీదకు వస్తుంది. .దీనితో కార్యకర్తల్లో అభ్యర్థి విషయమై అయోమయం నెలకొంది.సోమవారం నాగేశ్వర రావు పేరు,నోటా పేరుతో అభిప్రాయ సేకరణ చేపట్టారు.నియోజకవర్గ తెదేపా టిక్కెట్టు ఆశిస్తూ మునగపాటి వెంకటేశ్వరరావు,సజ్జా హేమలత, తిరువీధుల శ్రీనివాసరావు, కాంద్రు శ్రీనివాసరావు తదితరులు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటు న్నారు.ఇప్పటికే స్థానిక బీసీ నాయకులకే టిక్కెట్టు ఇవ్వాలని,చేనేత వర్గం అధిక సంఖ్యలో ఉన్నది కనుక ఆ వర్గానికే టిక్కెట్ ఇవ్వాలని వివిధ వర్గాల నుండి డిమాండ్ ఉన్నది.విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన గత రెండు ఎన్నికలు పరిశీలిస్తే 2014లో ఓసీ కాపు సామాజిక వర్గానికి చెందిన ఆమంచి కృష్ణమోహన్ నవోదయ పార్టీ తరపున పోటీ చేసి ప్రత్యర్థి టీడీపీ బీసీ చేనేత వర్గానికి చెందిన పోతుల సునీతను ఓడించారు.2019 ఎన్నికల్లో తెదేపా నుండి ఓసీ కమ్మ సామాజిక వర్గా నికి చెందిన కరణం బలరామకృష్ణమూర్తి తెదేపా తరపున పోటీ చేసి వైకాపా అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌ను ఓడించి శాసన సభ్యునిగా ఎన్ని కయ్యారు. అంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కూడా తెదేపా తరపున పోటీ చేసిన చేనేత వర్గానికి చెందిన జంజనం శ్రీనివాస రావు ను కాంగ్రెస్ అభ్యర్థి ఓసీ ఆమంచి కృష్ణమో హన్ ఓడించారు.దీంతో నియోజకవర్గంలో సామాజిక వర్గాల ఆధారంగా కాకుండా అప్పటి పరిస్థితుల దృష్ట్యా ఏ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల నైనా ఆదరించిన చరిత్ర చీరాల స్వంతం రానున్న ఎన్నికల్లో వైకాపా నుండి ఓసీ కరణం వెంకటేష్ బరిలో ఉన్నారు.కానీ తెదేపాలో సందిగ్ధం వీడలేదు. గత రెండు సంవత్సరాలుగా కాడె కిందపడేసి తమ దారి తాము చూసుకుంటూ తెదేపాను వదలి మౌ నంగా ఉన్న నాయకులకు ఆదర్శంగా మద్దులూరి మాల కొండయ్య నిలిచి తెదేపాకు చీరాలలో జవ సత్వాలు నింపారు. నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచి,తనయుడు గౌరీ అమర్‌నాథ్ సహ యంతో పార్టీని నడుపుతూ బలోపేతం చేశారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావంగా చీరాల నియోజక వర్గంలో రెండు సార్లు రెండు వైపులా పాద యాత్ర చేస్తే తెదేపా శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లారు. పార్టీకి అవసరమైన సమయంలో దూరంగా వెళ్లి పల్లకి మోయడానికి భయపడిన నాయకులు ఇప్పుడు పల్లకి ఎక్కడానికి సిద్ధమై తమ వంతు ప్రయత్నాలు చేసు కుంటున్నా రు.మరి అధినేత మనసులో ఏముందో బయట పెడితే శ్రేణుల్లో ఉత్సాహం వస్తుంది. కొండ య్య కష్టాన్ని గుర్తించి అభ్యర్థిగా ప్రకటిస్తారా లేక నూతన అభ్య ర్థిని ప్రకటిస్తారా అని శ్రేణుల్లో చర్చ నడుస్తోంది.

ఇకపై బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి

- అక్టోబర్ 1, 2023 తర్వాత పుట్టిన వారికి కేంద్రం కొత్త చట్టం
- వ్యక్తి పుట్టిన తేదీ, ప్రదేశం నిరూపించే ఏకైక పత్రం అదే
- విద్యాసంస్థల్లో ప్రవేశంతో పాటు నియామకాలు సహా దేనికైనా అదే ప్రధానం
- పాస్‌పోర్ట్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ జారీ, ఓటరు, వివాహం నమోదుకు అది తప్పనిసరి
- పీసీపల్లి పీహెచ్ వైద్యురాలు యశిత

విశాలాంధ్ర-పీసీపల్లి : గత ఏడాది అక్టోబరు 1 తర్వాత పుట్టిన వారికి కేంద్ర ప్రభుత్వం జనన ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరి చేసిందని పీసీపల్లి పిహెచ్సి వైద్యురాలు యశిత ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందుకోసం జనన మరణాల నమోదుకు కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని దీని ప్రకారం జన్మించిన వ్యక్తి పుట్టిన తేదీ, ప్రదేశం నిరూపించే ఏకైక పత్రం బర్త్ సర్టిఫికెట్ మాత్రమేనని స్పష్టంచేశారు. ఈ విషయంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ నియామకాల్లో ఈ జనన ధృవీకరణ పత్రం తప్పనిసరని తెలిపారు. పాస్‌పోర్టు, ఆధార్ నంబర్, డ్రైవింగ్ లైసెన్స్ జారీతో పాటు ఓటరు, వివాహ నమోదుకు కూడా కేంద్ర ప్రభుత్వం దీనిని తప్పసరి చేసిందని స్పష్టంచేశారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి ఏదైనా ఇతర ప్రయోజనాలు పొందాలన్నా కూడా జనన ధృవీకరణ పత్రం తప్పనిసరని తెలిపారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వైకాపా అసమర్థ పాలనకు విసిగెత్తి వందలాదిమంది తెదేపాలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే మరియు కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం హెచ్ఎంపాడు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోనే ఉన్న పంచాయతీల్లో వైకాపాకు చెందిన 27 కుటుంబాలు ఉగ్ర నరసింహారెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరపతి రెడ్డి,కుందురు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తెదేపా తీర్థం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉగ్ర వారికి కండువలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకముతో పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, చావలి వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి రఘు నాథ్ కాశిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సు బ్బారెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, కోటపాటి శేషయ్య,చీకటి వెంకట సుబ్బయ్య, సర్పంచ్ కూడలి దశరథ,గంగిరెడ్డి రమేష్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వ రరెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, రామకృష్ణ,మాజీ ఎంపీటీసీ పెన్నా గురవయ్య, కృష్ణారెడ్డి,కూడలి రోశయ్య,బాల నారా యణ యాదవ్, కోటయ్య, ఎర్రయ్య, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, చిన్న కోట య్య, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ తిరుపతయ్య, బలరాం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

షంషేర్ అలీబేగ్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా ఆదివారం రాత్రి స్థానిక బీసీ భవన్ లో బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ అధ్వర్యంలో డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ కు ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా అలీభేగ్ ను గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు జరుపు తుందని అన్నారు. పశ్చిమ ప్రకాశంలో విద్యా సంస్థలను స్థాపించి ప్రాంతంలో విద్యారంగాన్ని అభివృ ద్ధి చేస్తూ మరోవైపు సామాజిక సేవ కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్న విద్యావేత్త, అజాత శత్రువుగా పేరుపొందిన డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్ వైసీపీ పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ వైయస్ జగన్మోహన్ రెడ్డి కీలకమైన రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఆయనకు ఇవ్వడం జరిగిందని అన్నారు. డాక్టర్ షంషీర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని మైనారిటీలకు కార్పొ రేషన్ ద్వారా న్యాయం జరుగుతుందని, అందులో సందేహం ఏ మాత్రం లేదని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సిహెచ్. బాల మురళీకృష్ణ, రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, పట్టణ వైసిపి ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, పట్టణ వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు రామదుగు రమేష్, ఏఎంసి డైరెక్టర్ ఈ. ఇందిరా రంగస్వామి గౌడ్ తదితరులు పాల్గొని షంషీర్ అలీబేగ్ కు అభినందనలు తెలిపారు.